సమావేశము - II
వాల్యూము - IV
నెం. 2

వెల : రూ. 15-00
24 నవంబర్, 2014
సోమవారము,
(శక సం. 1936,
అగ్రహాయణ - 3)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 01 |
| 2. | నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు-వ్రాతపూర్వక సమాధానములు | ... | 15 |
| 3. | సభా కార్యక్రమము :<br>వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 24 |
| 4. | 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)<br>గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు | ... | 24 |
| 5. | కొత్త తీర్మానముల ప్రతిపాదన | ... | 25 |
| 6. | సభా సమక్షంలో పెట్టబడిన పత్రం | ... | 26 |
| 7. | జీరో అవర్ | ... | 26 |
| 8. | 344వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశం :<br>ప్రభుత్వ మరియు ప్రభుత్వ రంగ సంస్థలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయుట గురించి | ... | 31 |
| 9. | అత్యవసర ప్రజా ప్రాముఖ్యము గల విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చుట (రూల్ 74) :<br>డి. ఎల్. ఎఫ్.కు శేరిలింగంపల్లి మండలం రాయదుర్గం గ్రామం పన్ మక్తాలోని<br>సర్వే నెం. 83/1లో ప్రత్యామ్నాయ భూమి కేటాయించుట గురించి | ... | 42 |
| 10. | 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)<br>గ్రాంట్లకొరకు అభ్యర్థనలపై చర్చ | ... | 46 |

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా.వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

సంచార జాతులు ఊరూరా తిరుగుతూ పొట్టనింపుకుంటూ, కులం పేరు చెప్పుకోవడానికి కూడా వీలు లేని పరిస్థితి ఉంది. ఈ రోజు కులవృత్తులన్ని కూడా ధ్వంసం అవుతున్నాయి. ఏ గ్రామంలో చూసిన ఈ రోజు కులవృత్తులు లేవు . ఈ రోజున పింఛన్లను కేవలం గీత, చేనేత కార్మికులకు పరిమితం చేశారు. మిగతా కులవృత్తులు చేసినపాపం ఏమిటి. కుమ్మరి, కుమ్మరి, వడ్రంగి, చాకలి, నాయి మొదలైన వారు ఇంకా వృత్తులమీద ఆధారపడి జీవిస్తున్నారు. వాళ్ల పింఛన్ల విషయం ఎందుకు ఆలోచించడం లేదు. కళ్యాణలక్ష్మిని ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలకు కేటాయించడం సంతోషం . బిసిలు చేసిన పాపం ఏమిటి? 50శాతం పైగా జనాభా ఉన్నా వారు నోరులేని జీవులా? ఈ రోజు చట్టసభల్లో అడిగేస్థితి వాళ్లకు లేదు. వాళ్లతరుపున మనస్పైన మాట్లాడే పరిస్థితి ఉంది. దయచేసి ఆలోచన చేసుకోండి. కళ్యాణలక్ష్మిని బిసిలకే కాదు, అగ్రవర్ణాల్లోని పేదలకు కూడా వర్తింపచేయాలి. కాబట్టి పేదవాళ్లకు కులం లేదు. కావున దయచేసి ఆలోచించండి. లక్ష, రెండు లక్షలకోట్ల బడ్జెట్‌ను పెడుతున్నప్పుడు ఇంకా వందా, రెండొందల కోట్లు పెట్టడంలో తప్పులేదు. న్యాయం గురించి మాట్లాడినప్పుడు అన్ని వర్గాలకు న్యాయం చేయాలి. గత ప్రభుత్వం, పాలకులు చేసిన తప్పిదాలను మనం కూడా చేస్తే చరిత్ర క్షమించదు. కావున మీరు మానవతా దృక్పథంతో ఆలోచన చేయండి. కొంత మంది కులాలు, గ్రూపులు మార్పిడి అవుతున్నారని ఈ రోజు కృష్ణయ్య గారు చెప్పారు. కోర్టుల ద్వారా సాధించుకున్న నేటికాడికి వచ్చినదాన్ని కోల్పోతున్నామని ముదిరాజ్‌లు అడుగుతున్నారు. బిసి-డి నుంచి బిసి-ఏకు మార్చమని అడుగుతున్నారు. సగర ఉప్పరకులం కులాల పేర్లు మార్చుకుంటున్నారు. వీరముష్టి ఏం పేర్లండి ? ఎంత దారుణమైన పరిస్థితి. సభ్య సమాజంలో మనం ఉన్నప్పుడు మానవతా దృక్పథంతో ఆదుకోవాల్సిన బాధ్యత మన మీద ఉన్నది.

బిసి-డి నుంచి బిసి-ఏ విషయంలో మీ ఆలోచన న్యాయ సమ్మతంగా ఉండాలి. బాధ్యత గల మంత్రిగా మీకు తెలుసు అయినా ప్రేక్షక పాత్ర వహిస్తే చరిత్ర మిమ్ముల్ని క్షమించదు. దయచేసి స్పందించండి. ఉద్యమాల్లో మాత్రం సకల జనులం అన్నారు. కులవృత్తులు వారుపొట్టనింపుకునే కార్యక్రమాన్ని మానుకొని, కూలీలు పనులు మానుకొని ఉద్యమం చేశారు. వాళ్ల గురించి ఆలోచన చేయాలి.

బడ్జెట్‌లో రూ.2వేలకోట్లు పెట్టారు. ఇది సమంజసమా చెప్పండి, వీళ్లు మీకు ఓట్లేసే యంత్రాలేనా. చట్టసభల్లోకి మాత్రం పంపియ్యాలి. కానీ, మీరు మాత్రం వారి గురించి మాట్లాడరా? వృత్తులు మానివేసి వారు సమ్మె చేశారు. కాబట్టి సదర, ఉప్పర, ముదిరాజ్ కులాలను బిసి-డి నుంచి బిసి-ఏకు మార్చడానికి కమీషన్ ఏర్పాటు చేయండి. దానికి హృదయం కావాలా మనసుంటే చాలు. బిసి కమీషన్ ఏర్పాటుచేస్తే అన్నిసమస్యలు పరిష్కారం అవుతాయి. మేడం మానవత్వంతో ఆలోచించాలి, లక్షకోట్ల బడ్జెట్‌లో మావంతు, మాపాత్ర ఏమిటంటే చెప్పే విధంగా ఉండాలి. ఆత్మ పరిశీలన చేసుకోవాలి. గురుకుల పాఠశాలల గురించి మాట్లాడం దానిపైన దృష్టి పెట్టండి.

మహిళ సంక్షేమం, సమీకృత శిశు సేవల కోసం కేంద్ర ప్రభుత్వం కోసం ICDS ద్వారా 1975లో అంగన్‌వాడి కేంద్రాలను ప్రారంభించింది. ఈ రోజు తెలంగాణాలో దాదాపు 32వేల అంగన్‌వాడి కేంద్రాలున్నాయి. వీటిలో కేవలం 16శాతం మాత్రమే పక్కా భవనాలున్నాయి. అంగన్‌వాడి టీచర్లకు కేంద్రప్రభుత్వం ఇస్తే రూ.3వేలిస్తే, రాష్ట్రం రూ.12వందలు కలిపి రూ.4200 ఇస్తున్నారు. వారు పిల్లల అభివృద్ధి, మహిళ సంక్షేమం కోసం పనిచేస్తున్నారు. వారికి కేవలం రూ. 15వేలన్నా ఇవ్వాలి. దయచేసి వీరి గురించి కూడా ఆలోచించండి. భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. 50శాతం అంగన్‌వాడి కేంద్రాలకు భవనాలు, మరుగుదొడ్లు లేవు. అంగన్ వాడి హెల్పర్లకు కూడా జీతాలను రూ.10వేలకు పెంచాల్సిన అవసరం ఉన్నది. ఒక పిల్లవాడికి పౌష్టికాహారం కోసం మనం ఖర్చు చేసేది కేవలం రూ.7 మాత్రమే. ఇది ఏవిధంగా సబబో ఆర్థికమంత్రి గారు చెప్పాలి. అదేవిధంగా గర్భిణి స్త్రీ పౌష్టికాహార కోసం రూ.9 మాత్రమే చెల్లిస్తున్నాం. ఈ డబ్బులకు కనీసం ఒక ఛాయ్ కూడా రాదు. లెక్కలు చూస్తే కళ్లకు నీళ్లొస్తున్నాయి. దయచేసి ఆలోచన చేయండి, మానవతా హృదయంతో ముందుకు రాండి.

**5.30**
**సా.**

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): محترم اسپیکر صاحب! سب سے پہلے تو میں اس مباحث پر جو demands کے اوپر ہو رہے ہیں، SC Demands, ST Demands, B.C., Minorities Welfare, Women Welfare and Housing پر تو میں یہ بات ضرور کہنا چاہوں گا کہ کسی بھی ملک یا کسی بھی ریاست کی ترقی کا خواب اس وقت تک پورا نہیں ہوتا جب تک کہ اس ملک کے کمزور، پسماندہ اور اقلیتوں کو اس بات کا احساس نہیں دلایا جاتا کہ وہ اس کی ترقی کے حصہ دار بنیں گے، شراکت دار ہوں گے اور ان کو بھی ان کا جائز حق دیا جائے گا، اور اس بات سے بھی کوئی انکار نہیں کرسکتا کہ آزاد ہندوستان کے اس طویل سفر میں ہمارے سامنے کئی انکوائیریوں کی کمیشنیں بنیں، چاہے ہم دیکھیں تو کانگریس کے دور میں بھی، اندرا گاندھی کے دور میں بھی گوپال سنگھ کمیشن کے نام سے ایک کمیشن بنایا گیا تھا، پھر حالیہ عرصہ میں بھی سچر کمیٹی کے نام سے ایک کمیٹی تشکیل دی گئی، رنگناتھ مشرا کے نام سے بھی ایک کمیٹی تشکیل دی گئی، اور گوپال سنگھ کمیشن سے لے کر سچر کمیٹی اور رنگناتھ مشرا کمیٹی، ساری کمیٹیز نے اس بات کی نشاندہی کی کہ سب سے پسماندہ، سب سے backward سب سے پچھڑا ہوا، سب سے کمزور اگر کوئی ہے تو وہ ہندوستان کی سب سے بڑی اقلیت

**“Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**